

మనం
కడప | అన్నమయ్య

## అండర్-15 సాఫ్ట్‌బాల్ ఆసియా కప్‌కు ఏపీ తరఫున అవికా రాయ్




వివరాలు 4లో

# కార్యకర్తలే పార్టీకి ప్రాణవాయువు

**గ్రామానికి 10 మందికి ఉపాధి, ప్రజా సమస్యల తక్షణ పరిష్కారమే ధ్యేయం రాజంపేట టిడిపి ఇన్ఛార్జ్ చమర్తి**



ఒంటిమిట్ట ఆగస్టు 12(మనం న్యూస్)
ఒంటిమిట్ట మండలం రాచగుడిపల్లి పంచాయతీ నందు నియోజకవర్గ ఇన్ఛార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు, రాజంపేట అబ్జర్వర్ భీమినేని చిట్టిబాబు తో కలిసి స్థానిక మండల నాయకులు, కార్యకర్తలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి యూనిట్, మండల స్థాయి కమిటీల ఏర్పాటును 3 నుండి 4రోజుల్లోగా పూర్తి చేయాలని నాయకులను ఆదేశించారు. గతంలో పలు నియోజకవర్గాల్లో పనిచేసిన సుదీర్ఘ అనుభవం ఉన్న అబ్జర్వర్ భీమినేని చిట్టిబాబు పర్యవేక్షణ పార్టీకి ఎంతో తోడ్పడుతుందని తెలిపారు.
ప్రతి గ్రామంలోనూ కనీసం 10మంది క్రియాశీల కార్యకర్తలను ఎంపిక చేసి, వారికి ప్రభుత్వం అందిస్తున్న హార్టికల్చర్, డ్వాక్రా మరియు ఇతర స్వయం ఉపాధి పథకాలు, రుణ అవకాశాలపై అవగాహన కల్పిస్తామని చమర్తి వెల్లడించారు. ప్రతీ మండల పరిధిలో నిపుణులతో ప్రత్యేక సదస్సులు నిర్వహించి కార్యకర్తలను ఆర్థికంగా స్థిరపడేలా ప్రోత్సహిస్తామన్నారు. అలాగే ప్రజలు, కార్యకర్తలు ఎదుర్కొంటున్న రెవెన్యూ సమస్యలను తోట కల్యాణమండపంలో జరిగే ప్రత్యేక సదస్సులో అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యకర్తలపై గతంలో నమోదైన అక్రమ కేసుల విషయమై ఎస్పీ స్థాయి అధికారులతో మాట్లాడామని, కార్యకర్తలకు అండగా ఉంటూ పూర్తి న్యాయం జరిగేలా చూస్తామని స్పష్టం చేశారు.

**రాచగుడిపల్లిలో "ఇంటింటికీ తెలుగుదేశం" ప్రచారం**

సమావేశం అనంతరం రాచగుడిపల్లి పంచాయతీ నందు కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా అబ్జర్వర్ శ్రీ భీమినేని చిట్టిబాబు గారితో కలిసి "ఇంటింటికీ తెలుగుదేశం" కార్యక్రమం నిర్వహించారు. శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు గారు పంచాయతీలోని ప్రతీ ఇంటికీ వెళ్లి 'సూపర్ సిక్స్' పథకాల అమలు తీరును, ప్రజల అభిప్రాయాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, పనులు చేసి చూపించే ప్రభుత్వమని పేర్కొంటూ, తాగునీటి సమస్య నివారణకు నూతన బోరు పాయింట్‌ను ప్రారంభించారు.
రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ లబ్ధి చేకూర్చడమే ప్రభుత్వ ధ్యేయమని, నియోజకవర్గంలోని ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా చమర్తి పునరుద్ఘాటించారు. క్షేత్రస్థాయి నుంచి ప్రతి కేడర్ ఐక్యంగా శ్రమిస్తూ, ప్రభుత్వ అభివృద్ధి-సంక్షేమ ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయాన్ని సునాయాసం చేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి, జడ్పీటీసీ ఏ. ముద్దుకృష్ణారెడ్డి, జనరల్ సెక్రెటరీ ఆలూరు వెంకటసుబ్బయ్య,క్లస్టర్ ఇన్ఛార్జ్ ఈశ్వరయ్య, కొత్తపల్లి బొబ్బిలి రాయుడు,నల్లగొండ సుబ్బారెడ్డి,చాపల రమణ, సాలా బాధ బుజ్జి,ఎస్వి రమణ,ఎం.వి.రమణ,లోకేశ్వర్ రాజు,రామచంద్రయ్య, ప్రతాప్ రెడ్డి, వెంకటకృష్ణారెడ్డి, రాజశేఖర్ యాదవ్, సురేష్ రాజు,గజ్జల శ్రీనివాసులు రెడ్డి, మౌలాలి,చింతగింజలు సుబ్రహ్మణ్యం, చంద్ర, నాగార్జున, వెంకటేష్, శంకర్ రాజా,ప్రసాద్,సాయి,పెంచలయ్య, ఇతర స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# దీర్ఘకాలిక రెవెన్యూ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టిన కలెక్టర్

**రైల్వే కోడూరు రైతుల భూముల సమస్యలపై ముక్కా రూపానంద రెడ్డి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ చొరవ**
**రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కలెక్టర్ హామీ**

రైల్వే కోడూరు, ఆగస్టు 12, మనం న్యూస్
రైల్వే కోడూరు నియోజకవర్గంలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సమస్యలను పరిశీలించి, పరిష్కార మార్గాలను అన్వేషించేందుకు తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ ఐఏఎస్ బుధవారం రాఘవరాజుపురం గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్, కూడా చైర్మన్ ముక్కా రూపానందరెడ్డి ,రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్‌లు సంబంధిత శాఖల అధికారులు కలెక్టర్‌తో కలిసి రైతుల సమస్యలను తెలుసుకున్నారు. రైల్వేకోడూరు నియోజకవర్గంలో సుమారు 8 వేల నుంచి 9 వేల మంది రైతులకు సంబంధించిన భూముల సమస్యలు దీర్ఘకాలంగా కొనసాగుతున్నాయని నాయకులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా 2013--14 మధ్యకాలంలో డేటా ఎంట్రీ సమయంలో జరిగిన పొరపాట్ల కారణంగా పట్టా భూములు, చిరాయతి/అతుకుబడి పట్టా భూములుగా తప్పుగా నమోదు కావడంతో పదివేల ఎకరాలకు పైగా భూములకు సంబంధించిన రిజిస్ట్రేషన్ వ్యవహారాల్లో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని వివరించారు. ఈ సమస్యను సమగ్రంగా పరిశీలించి, సంబంధిత రికార్డులను పరిశీలించిన అనంతరం మూడు నాలుగు రోజుల్లో పూర్తి వివరాలతో కూడిన నివేదికను సిద్ధం చేస్తామని కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. రైతులకు న్యాయం జరిగేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.
అనంతరం రాఘవరాజుపురంలోని బొప్పాయి తోటలను కలెక్టర్ పరిశీలించారు. బొప్పాయి రైతులతో మాట్లాడి పంటకు లభిస్తున్న ధరలు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం బొప్పాయి ధర కిలోకు రూ.17 నుంచి రూ.18 మధ్య స్థిరంగా ఉండేలా అవసరమైన చర్యలు తీసుకునే అంశాన్ని పరిశీలిస్తామని కలెక్టర్ తెలిపారు. దీర్ఘకాలికంగా ఉన్న రెవెన్యూ సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి, త్వరితగతిన పరిష్కారానికి హామీ ఇచ్చిన కలెక్టర్ వెంకటేశ్వర్ కి ముక్కా రూపానంద రెడ్డి , ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌లు కృతజ్ఞతలు తెలిపారు. రైతుల భూములకు సంబంధించిన సమస్యలు పరిష్కరించి వారికి పూర్తి న్యాయం జరిగేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని వారు పేర్కొన్నారు.

# రాజంపేటలో తెలుగుదేశంపార్టీ సమన్వయ సమావేశం





రాజంపేట ఆగస్టు 12(మనంన్యూస్): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో మన ప్రియతమ నాయకుడు రాజంపేట టీడీపీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్ఛార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు సూచన మేరకు బుధవారం ఉదయం రాజంపేట రూరల్ మండల పార్టీ అధ్యక్షులు మేడికొండు రవికుమార్‌నాయుడు ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ కార్యాలయం నందు సమన్వయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమన్వయ సమావేశంలో మండలం లో నెలకొనివున్న ప్రధాన సమస్యలైన డ్రైనేజీ ,చెత్త తొలగింపు, రోడ్డు మరియు విధ్యుత్ సమస్యల మార్పు చేయుట గురుంచి తీర్మానాలు, అన్నమయ్య ప్రాజెక్టు పనులను త్వరితగతిన ప్రారంభించాలని తీర్మానించడం, రాజంపేట మండలంలోని అన్ని గ్రామ పంచాయితీలో ఉన్న డీకేటీ భూముల యొక్క వన్ బి అడంగల్ ఆన్లైన్లో కనిపించలేదనిరైతులుఆవేదన చెందుతున్నారు. కావున ఆ సమస్యను రెవెన్యూ అధికారులు వెంటనే చర్యలు తీసుకుని సాంకేతిక లోపాలను పరిష్కరించవలసిందిగా తీర్మానించడం జరిగినది, రాజంపేట మార్కెట్ కమిటీ ద్వారా అరటి రైతులు గిట్టుబాటు ధర కల్పించాలని మండల సమావేశంలో తీర్మానించి, మండల రూరల్ పార్టీ అధ్యక్షులు మేడికొండు రవికుమార్ నాయుడు అద్వర్యంలో ఆమోదించడం జరిగింది
ఈ సమావేశంలో రాష్ట్ర క్షత్రియ సంఘం డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు, రాజంపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ గన్నేసుబ్బ నరసయ్య నాయుడు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చంగల్ రాయల్, రాజంపేట సింగిల్ విండో చైర్మన్ ముల్లగూరి సుబ్ర మణ్యం నాయుడు, పోలి చెరువు నీటి సంఘం అధ్యక్షులు నాగినేని నాగేశ్వరరావు నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి సుబ్బరాజు, మండల పార్టీ ఉపాధ్యక్షులు మలిశెట్టి సుబ్బరాయుడు, క్లస్టర్ ఇంచార్జి దగ్గుపాటి వెంకటేశ్వర్లు నాయుడు, పార్లమెంట్ మహిళా నాయకురాలు అనసూయమ్మ, వాణి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు సన్నపనేని బాపనయ్య నాయుడు, కో క్లస్టర్ కామినేని సతీష్, మిగతా అన్ని గ్రామ పంచాయతీల కమిటీ అధ్యక్షులు, బూత్ కన్వీనర్లు, యూనిట్ ఇన్చార్జీలు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, అభిమానులు పాల్గొనడం జరిగినది

# ఉప్పరపల్లి పంచాయతీ మారావారిపల్లెలో హార్వెస్టింగ్ పరిశీలన

**మధ్యవర్తుల దోపిడీకి చెక్ పెట్టిన జిల్లా యంత్రాంగం**
**బొప్పాయి రైతులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్లు**



రైల్వే కోడూరు, ఆగస్టు 12, మనం న్యూస్
తిరుపతి జిల్లా రైల్వే కోడూరు మండలం ఉప్పరపల్లి పంచాయతీ లోని మారావారిపల్లికు తిరుపతి జిల్లా కలెక్టర్ కె వెంకటేశ్వర్లు ఐఏఎస్ బొప్పాయి రైతులను కలవడానికి బుధవారం విచ్చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మారావారిపల్లెలో బొప్పాయి రైతులతో కాసేపు ముచ్చటించి బొప్పాయి తోటను పరిశీలించి రేట్లు ఎలా ఉన్నాయి ప్రభుత్వం నిర్దేశించిన రేట్లు ఇస్తున్నారా లేదా అని బొప్పాయి రైతులని అడిగి తెలుసుకోవడం జరిగింది. అంతేకాకుండా భారతదేశంలో పూణే మహారాష్ట్ర బెంగళూరు మదనపల్లి ప్రాంతాలలో రేటు ఎక్కువగానే ఉన్న నేపథ్యంలో ఒక రైల్వేకోడూరులో మాత్రమే రేటు ఎందుకు స్థిరంగా లేదు అనే విషయాల పైన కూడా రైతులని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ
ప్రస్తుతం బొప్పాయి హార్వెస్టింగ్ సీజన్ పూర్తిస్థాయిలో ఊపందుకుంది. ఈ నేపథ్యంలో రైతులకు దక్కుతున్న ధరలు, పంట దిగుబడి, విక్రయాల పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందని, గడిచిన 20 సంవత్సరాలుగా రైల్వే కోడూరు ప్రాంతంలో రైతులు ఉత్తరప్రదేశ్, గుజరాత్, ఢిల్లీ వంటి సుదూర రాష్ట్రాల నుండి వచ్చే వ్యాపారులు ముందుగానే రైతులతో అవగాహన కుదుర్చుకుని, విత్తనాలు సరఫరా చేయడం నుండి హార్వెస్టింగ్, ప్యాకింగ్, రవాణా ఖర్చులన్నీ భరిస్తూ కొనుగోలు చేసే పద్ధతి అమలు చేసుకోవాలని సూచిస్తూ, గత ఏడాదితో పోలిస్తే ఈసారి ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం ముందస్తు చర్యలు తీసుకుంది. గతంలో రూ. 5 నుండి రూ. 6 వరకు పడిపోయిన రేట్లను దృష్టిలో ఉంచుకుని, నెల రోజుల క్రితమే వ్యాపారులు, మధ్యవర్తులతో కలెక్టరేట్ లో గట్టిగా సమావేశం నిర్వహించడం జరిగింది. ఏపరిస్థితుల్లోనూ రైతులు నష్టపోకూడదని స్పష్టం చేయడంతో ఈసారి



కేజీ ధర రూ.17 వద్ద స్థిరంగా కొనసాగుతోంది. అంతేకాకుండా మొత్తం అంచనా దిగుబడి 2,50,000 టన్నులు ఇప్పటివరకు హార్వెస్ట్ అయినది.

**విత్తనాల ధర తగ్గించడమే తదుపరి లక్ష్యం**

రైతులతో చర్చించిన అనంతరం విత్తనాల/మొక్కల వ్యయం పెరిగిపోతుందనే విషయం దృష్టికి వచ్చింది. ఒక మొక్క విత్తనానికే రూ. 25 నుండి రూ. 35 వరకు ఖర్చవుతోంది. వచ్చే సీజన్ నాటికి ఈ ఇన్పుట్ కాస్ట్ (ఉత్పత్తి వ్యయం) తగ్గించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని, వచ్చే నెలలోనే విత్తన సరఫరాదారులతో మాట్లాడి రైతులపై భారం పడకుండా ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని హామీ ఇచ్చారు.

**రైతు ఉత్పత్తిదారుల సంఘాలు దిశగా అడుగులు**

మదనపల్లె, మహారాష్ట్ర, ఢిల్లీ, యూపీ ప్రాంతాల్లో రైతులు సొంతంగా హార్వెస్ట్, గ్రేడింగ్, లోడింగ్ చేసుకుంటూ కేజీకి రూ. 45 నుండి రూ. 50 వరకు పొందుతున్నారు. మన దగ్గర కూడా పంచాయతీకి ఒక ఎఫ్‌పీఓ ఏర్పాటు చేసుకుని, రైతులే స్వయంగా ఎగుమతులు చేసుకునేలా ప్రోత్సహిస్తే ఇంకా మంచి లాభాలు వస్తాయి. ఈ సంవత్సరంలో రైతులకు మంచి ధర దక్కేలా కృషి చేసిన అధికార యంత్రాంగానికి ఈ సందర్భంగా ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు తహసిల్దార్ అమర్నాథ్ మరియు ఉద్యాన మరియు వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొనడం జరిగింది.

# రాయలసీమ విద్యార్థి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నారా లోకేష్‌కు కృతజ్ఞతలు




రైల్వేకోడూరు, ఆగస్టు 12, మనంన్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'తల్లికి వందనం' పథకం ద్వారా రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి కుటుంబాల జీవితాల్లో గొప్ప భరోసా లభించిందని రాయలసీమ విద్యార్థి పరిరక్షణ సమితి జోనల్ అధ్యక్షుడు మల్లెం హేమంత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం రైల్వే కోడూరులో విద్యార్థులతో కలిసి ఆయన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికీ 'తల్లికి వందనం' లబ్ధి చేకూరడం పట్ల హర్షం వ్యక్తం చేసినట్లు హేమంత్ కుమార్ వెల్లడించారు. పేద విద్యార్థుల చదువులకు ఈ పథకం ఎంతో మేలు చేస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ విద్యార్థి పరిరక్షణ సమితి నాయకులు మల్లెం కృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, పవన్ కళ్యాణ్, అబ్దుల్లాతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్ఎంఎంఎస్ ఫలితాల్లో కొత్తపేట విద్యార్థి ప్రతిభ

### ఓపెన్ కేటగిరీలో గంగ చరణ్‌రెడ్డి ఎంపిక..
### ఏటా రూ.12 వేల స్కాలర్‌షిప్

పుల్లంపేట, ఆగస్టు 12 (మనం న్యూస్): ఎన్ఎంఎంఎస్ (నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్) రాష్ట్ర స్థాయి పరీక్ష ఫలితాల్లో పుల్లంపేట మండలం కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి ప్రతిభ కనబరిచాడు. పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న టి.ఎ. గంగ చరణ్‌రెడ్డి ఓపెన్ కేటగిరీలో ఎంపికయ్యాడు. ఎన్ఎంఎంఎస్ పథకం ద్వారా ఎంపికైన విద్యార్థికి ప్రభుత్వం నుంచి ప్రతి సంవత్సరం రూ.12 వేల స్కాలర్‌షిప్ అందుతుంది. ఈ స్కాలర్‌షిప్ ఇంటర్మీడియట్ విద్య పూర్తయ్యే వరకు కొనసాగుతుంది. విద్యార్థి గంగ చరణ్‌రెడ్డి ఎంపిక కావడంపై పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అలీ అక్బర్ అభినందనలు తెలిపారు. పాఠశాల నుంచి భవిష్యత్‌లో మరింత మంది విద్యార్థులు పరీక్షలకు హాజరై ఉత్తమ ప్రతిభ కనబరచి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పీడీ సాయిరాం, మల్లికార్జున, లక్ష్మణ్, ఇంద్రవతి తదితరులు విద్యార్థిని అభినందించారు.

# రైల్వే కోడూరు ప్రెస్‌క్లబ్ నిర్వహణపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన జర్నలిస్ట్ మర్రి రెడ్డయ్య



రైల్వే కోడూరు, ఆగస్టు 12, మనం న్యూస్ :రైల్వే కోడూరు పట్టణంలో ప్రెస్ క్లబ్ నిర్వహణ సమస్యను తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్, ఐఏఎస్ దృష్టికి జర్నలిస్ట్ మర్రి రెడ్డయ్య తీసుకెళ్లారు. బుధవారం రైల్వే కోడూరు పర్యటన నిమిత్తం విచ్చేసిన జిల్లా కలెక్టర్‌ను ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మర్రి రెడ్డయ్య మాట్లాడుతూ పట్టణంలో ప్రస్తుతం నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భవనాలలో ప్రెస్ క్లబ్ కార్యకలాపాలు నిర్వహించుకునేందుకు అనుమతులు మంజూరు చేయాలని కలెక్టర్‌ను కోరారు. జర్నలిస్ట్ వినతి పై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భవనాలను తాత్కాలికంగా ప్రెస్ క్లబ్ నిర్వహణకు కేటాయించడం సాధ్యపడదని స్పష్టం చేశారు. దానికి బదులుగా జర్నలిస్టులకు అనువైన ప్రాంతంలో స్థలాన్ని కేటాయిస్తే, అక్కడ సొంతంగా ప్రెస్ క్లబ్ భవనం నిర్మించుకోవచ్చని సూచించారు. శాశ్వత భవనం ద్వారా ప్రెస్ క్లబ్ నిర్వహణ మరింత సమర్థవంతంగా, దీర్ఘకాలికంగా సాధ్యమవుతుందని కలెక్టర్ తెలియజేశారు.

# ఇంటింటికి తెలుగుదేశం

### డోర్, టుడోర్‌లో మండల టిడిపి అధ్యక్షుడు కాపెర్ల.చంద్రశేఖర్ నాయుడు

పుల్లంపేట ఆగస్టు 12 (మనం న్యూస్) ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కారూపానంద రెడ్డి ఆదేశాల మేరకు పుల్లంపేట మండలం నాగులపురిగట్టులో టి.డి.పి అధ్యక్షుడు కాపెర్ల.చంద్రశేఖర్ నాయుడు, మాజీ అధ్యక్షులుకేశినేని నారాయణ నాయుడు,సింగం ఆదినారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్యలు తెలుసుకుని ప్రభుత్వం ఇచ్చిన పథకాల గురించి తెలియజేసి మంచి ప్రభుత్వానికి అండదండగా ఉండాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బొగ్గడి రామచంద్ర రెడ్డి,పోలు ప్రేమకుమార్, కోనంకి నారాయణ, ఓలేటి వెంకట్, కావుటూరు నాగేశ్వర్ నాయుడు,నరసాపురం సుబ్బన్న, కుప్పాల రామకృష్ణయ్య తెలుగుదేశంపార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అండర్-15 సాఫ్ట్‌బాల్ ఆసియా కప్‌కు ఏపీ తరపున అవికా రాయ్

## చైనాలో జరగనున్న ఆసియా కప్ సెలక్షన్లకు ఇండోర్‌కు పయనం




ఓబులవారిపల్లి, ఆగస్టు 12, మనం న్యూస్ : తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గ పరిధిలోని ఓబులవారిపల్లి మండలం మంగంపేట గ్రామపంచాయతీకి చెందిన లావులూరి చరణ్ కుమార్తె లావులూరి అవికా రాయ్ అండర్-15 సాఫ్ట్‌బాల్ ఆసియా కప్‌కు ఆంధ్రప్రదేశ్ తరపున ప్రాతినిధ్యం వహించే దిశగా మరో కీలక అడుగు వేసింది. చైనాలో జరగనున్న అండర్-15 ఆసియా కప్ సాఫ్ట్‌బాల్ పోటీలకు సంబంధించి నిర్వహించనున్న సెలక్షన్లకు అవికా రాయ్ ఎంపికైంది. మంగంపేటలోని ఏపీఎండీసీ పబ్లిక్ స్కూల్‌లో ఏడో తరగతి చదువుతున్న అవికా రాయ్‌కు సాఫ్ట్‌బాల్‌పై ఉన్న ఆసక్తిని గుర్తించిన చెన్నరాజుపోడు ప్రభుత్వ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు అబ్దుల్లా ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ అందించారు. శిక్షణతో పాటు పట్టుదల, క్రమశిక్షణతో సాధన చేసిన అవికా రాయ్ మండల, జిల్లా స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయి సెలక్షన్లకు అర్హత సాధించింది. ఏపీ సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ సెక్రటరీ రామసుబ్బారెడ్డి సహకారంతో చైనాలో జరగనున్న ఆసియా కప్‌కు సంబంధించి నిర్వహించే సెలక్షన్ల కోసం ఆగస్టు 24, 25 తేదీల్లో మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ స్టేడియానికి అవికా రాయ్ వెళ్లనుంది.

ఈ సందర్భంగా అవికా రాయ్ తండ్రి లావులూరి చరణ్ తన కుమార్తె ఎంపికపై ఆనందం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన తమ కుమార్తె రాష్ట్ర స్థాయి నుంచి అంతర్జాతీయ వేదిక వైపు అడుగులు వేయడం గర్వంగా ఉందన్నారు. అవికా రాయ్ ప్రతిభకు పాఠశాల యాజమాన్యం, ఏపీఎండీసీ సీపీఓ గోపీనాథ్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, బంధుమిత్రులు అభినందనలు తెలిపారు. ఆసియా కప్‌కు జరిగే తుది సెలక్షన్లలో అవికా రాయ్ సత్తా చాటి ఏపీకి, మంగంపేటకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# అంగన్వాడీ కార్యకర్తలకు జ్ఞాన జ్యోతి పై శిక్షణ పరిశీలించిన జిల్లా డీఈవో కె.వి.ఎన్‌కుమార్





పుల్లంపేట ఆగస్టు 12 (మనం న్యూస్)

తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పుల్లంపేట మండలంలోని ఏపీ మోడల్ స్కూల్‌లో బుధవారం అంగన్వాడీ కార్యకర్తలకు ఏపీ మోడల్ స్కూల్లో జ్ఞాన జ్యోతి పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ శిక్షణ కార్యక్రమాన్ని తిరుపతి జిల్లా, డి,ఇ,ఓ కె,వి,ఎన్, కుమార్ సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలను నిర్దేశించి ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు బోధన నైపుణ్యాలు ఏ విధంగా అమలు చేయాలని ఆయన సూచించారు అంగన్వాడీ కార్యకర్తల బాధ్యతలు గురించి, బాలింతల గురించి, ప్రతి పిల్లవాడిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించవలసిన బాధ్యత ఉందన్నారు టి.ఎల్.ఎమ్ గురించి ప్రసంశించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ, చక్రధర్ రాజు, నాగ తిరుమలరావు, ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్, లీలా శ్రీహరి, పిఆర్‌లు కే.శంకరయ్య వేణుగోపాల్ లతా అంగన్వాడి సూపర్వైజర్లు పార్వతి విజయలక్ష్మి మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైల్వేకోడూరులో జీడీడీపీ-జీఎండీపీ-కేపీఐలపై సామర్థ్య నిర్మాణ శిక్షణ కార్యక్రమం



రైల్వేకోడూరు, ఆగస్టు 12, మనం న్యూస్: తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గ స్థాయిలో అభివృద్ధి ప్రణాళికలను సమర్థవంతంగా రూపొందించి, అమలు చేయడంతో పాటు ఫలితాలను నిరంతరం పర్యవేక్షించేందుకు వీలుగా జీడీడీపీ, జీఎండీపీ, కేపీఐల పర్యవేక్షణపై సామర్థ్య నిర్మాణంపై యంగ్ ప్రొఫెషనల్ జి గుణ దీపక్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రైల్వేకోడూరు నియోజకవర్గ సీవీఏపీ కార్యాలయంలో 'పాహ్లే ఇండియా ఫౌండేషన్ సమన్వయంతో జరిగిన ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని మండలాల స్థాయి అధికారులు హాజరయ్యారు. డేటా ఆధారిత ప్రణాళికలు విషయానికొస్తే స్థానిక అవసరాలు, అందుబాటులో ఉన్న వనరులకు అనుగుణంగా డేటా ఆధారితంగా సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు రూపొందించడంపై అవగాహన కల్పించారు. వ్యవసాయం, పరిశ్రమలు, విద్య, వైద్యం, ఉపాధి, మౌలిక వసతులు, గ్రామీణాభివృద్ధి, సామాజిక సంక్షేమం వంటి రంగానికి లక్ష్యాలు-అమల-పురోగతి-ఫలితాల ప్రాతిపదికన కీలక పనితీరు సూచికలు ఉపయోగిస్తూ నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. మండల స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు వివిధ శాఖల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం, సమాచారాన్ని సమీకరించడం మరియు పురోగతిని క్రమం తప్పకుండా సమీక్షించడంపై ప్రాధాన్యత ఇచ్చారు. క్షేత్రస్థాయి సమస్యలను గుర్తించి ఆధారాలతో కూడిన పరిష్కారాలు రూపొందించడం ద్వారా అభివృద్ధిలో వేగం, పారదర్శకత మరియు ఫలితసాధకత సాధించవచ్చని తెలిపారు. డేటా ఆధారిత విధాన రూపకల్పన, జిల్లా స్థాయి అభివృద్ధి ప్రణాళికలపై పనిచేస్తున్న పాహ్లే ఇండియా ఫౌండేషన్ సహకారంతో నిర్వహించిన ఈ శిక్షణ ద్వారా అధికారులకు ప్రాయోగిక పరిజ్ఞానం లభించిందని నిర్వాహకులు తెలిపారు. శాస్త్రీయ ప్రణాళిక, నాణ్యమైన డేటా, నిర్దిష్ట లక్ష్యాలతో ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను మరింత మెరుగ్గా అమలు చేయాలని అధికారులను కోరారు.

# చిట్వేలి తాసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు

## రీ సర్వేను త్వరితగతిన పూర్తి చేయండి.. భూ అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోండి జిల్లా కలెక్టర్ అధికారులకు దిశా నిర్దేశం




చిట్వేలి ఆగస్టు 12 మనం న్యూస్ ప్రతినిధి: చిట్వేలి మండల తాసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు ఐఏఎస్. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ భూ సమస్యలపై మండలంలోని ఏ ఏ పంచాయతీల్లో రి సర్వే పూర్తయింది. రీ సర్వేలలో ఏఏ సమస్యలు వస్తున్నాయి వాటిని ఏ విధంగా పరిష్కరించాలి అనే విషయంపై చిట్వేలి మండలంలోని సిబ్బందికి అన్ని విషయాలపై క్లుప్తంగా వివరించారు. రీ సర్వే అంటే కేవలం కొలతలు వేసి జియో టాకింగ్ చేయడమే కాదు ప్రజల సమస్యలు పరిష్కరించడమే ప్రభుత్వ ఉద్దేశమని ప్రజలకు మంచి చేయడం మన బాధ్యతాన్ని కలెక్టర్ తెలిపారు. రీ సర్వేలో భూములు హద్దులు, పొలాలకు దారులు భూమిపై ఎంజాయ్మెంట్లో ఎవరివి ఉన్నాయి అని తెలుసుకొని విరుపక్షాలకు న్యాయం జరిగేలా చేయాలని అధికారులకు ఆయన సూచించారు. మీకు ఏ సమస్యలు ఉన్న మా దృష్టికి తీసుకురావాలని మేము సమస్యను వెంటనే పరిష్కరిస్తామని కలెక్టర్ అధికారులకు తెలియజేశారు. రీ సర్వేలో ప్రతి ఒక్కరికి భూ సమస్యలు అనేవి లేకుండా చేయాలని తెలిపారు. అలాగే మండలంలో భూ అక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించి, భూ అక్రమ దారులను ఉపేక్షించ వద్దని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రెవిన్యూ సిబ్బందికి కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, పలు శాఖల అధికారులు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రైళ్లలో ఎక్కువ లగేజీ తీసుకెళ్తున్నారా?.. ఈ కొత్త రూల్ మీకోసమే!

**రైళ్లలో అదనపు లగేజీకి ఆన్‌లైన్‌లో బుకింగ్ సౌకర్యం - ఇవాళ్టి నుంచి అమల్లోకి కొత్త విధానం**

**కన్ఫర్మ్ రిజర్వ్ టికెట్లు ఉన్న ప్రయాణికులకే ఈ సదుపాయం - తరగతుల వారీగా లగేజీ పరిమితులు, చార్జీల వివరాలు వెల్లడి**

**పార్శిల్ ఆఫీసుల వద్ద రద్దీ తగ్గించడమే ఈ మార్పు లక్ష్యం**

భారతీయ రైల్వే ప్రయాణికులకు ఒక ముఖ్యమైన శుభవార్త. రైళ్లలో ప్రయాణించేటప్పుడు అదనపు లగేజీని తీసుకెళ్లేవారి కోసం రైల్వే శాఖ సరికొత్త ఆన్‌లైన్ సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చింది. కన్ఫర్మ్ రిజర్వ్ టికెట్లు ఉన్న ప్రయాణికులు ఇకపై తమ అదనపు లగేజీని ఐఆర్‌సీటీసీ ప్లాట్‌ఫామ్ ద్వారా టికెట్ బుక్ చేసుకునే సమయంలోనే ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవచ్చు. ఈ కొత్త విధానం ఇవాళ్టి నుంచి దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చింది. ఇప్పటివరకు అనుమతించిన దానికంటే ఎక్కువ లగేజీ ఉన్నవారు రైల్వే స్టేషన్‌లోని పార్శిల్ ఆఫీసుకు వెళ్లి బుక్ చేసుకోవాల్సి వచ్చేది. ఈ ప్రక్రియను సులభతరం చేసి, ప్రయాణికుల సమయం ఆదా చేయాలనే లక్ష్యంతో ఈ మార్పును తీసుకొచ్చారు.

ఈ కొత్త సదుపాయం కేవలం కన్ఫర్మ్ రిజర్వ్ టికెట్లు ఉన్నవారికి, వారు ప్రయాణించే రిజర్వ్ కంపార్ట్‌మెంట్‌లోనే లగేజీని తీసుకెళ్లే సందర్భంలో మాత్రమే వర్తిస్తుంది. ప్రయాణికులు ఆన్‌లైన్ టికెట్ బుక్ చేసుకునేటప్పుడు, ఉచిత లగేజీ పరిమితిని మించిన సామాను వివరాలను పొందుపరచవచ్చు. ఆ సమయంలో సిస్టమ్ వారికి తరగతుల వారీగా ఉచిత లగేజీ పరిమితి, గరిష్ఠంగా ఎంత బరువు తీసుకెళ్లవచ్చు, నిషేధిత వస్తువులు, వర్తించే చార్జీలు, జరిమానా నిబంధనల వంటి పూర్తి సమాచారాన్ని చూపిస్తుంది. ఈ మేరకు అవసరమైన సిస్టమ్ డెవలప్‌మెంట్‌ను సీఆర్ఐఎస్ పూర్తి చేసిందని, ఈ సదుపాయాన్ని నేటి నుంచి అమలు చేయాలని రైల్వే బోర్డు అన్ని జోనల్ రైల్వేలను ఆదేశించింది.

**తరగతుల వారీగా లగేజీ పరిమితులు, చార్జీల వివరాలు**

రైల్వేశాఖ ప్రయాణ తరగతిని బట్టి లగేజీ పరిమితులను స్పష్టంగా నిర్దేశించింది.

ఏసీ ఫస్ట్ క్లాస్: 70 కిలోల వరకు ఉచితం. అదనపు చార్జీలు చెల్లించి గరిష్ఠంగా 150 కిలోల వరకు తీసుకెళ్లవచ్చు.

ఫస్ట్ క్లాస్, ఏసీ 2-టైర్: 50 కిలోల వరకు ఉచితం. గరిష్ఠంగా 100 కిలోల వరకు అనుమతి ఉంటుంది.




స్లీపర్ క్లాస్: 40 కిలోల వరకు ఉచితం. గరిష్ఠంగా 80 కిలోల వరకు తీసుకెళ్లవచ్చు.

సెకండ్ క్లాస్: 35 కిలోల వరకు ఉచితం. గరిష్ఠంగా 70 కిలోల వరకు అనుమతి ఉంది.

ఏసీ 3-టైర్, ఏసీ 3 ఎకానమీ, ఏసీ చైర్ కార్: ఈ తరగతుల్లో ఉచిత, గరిష్ఠ పరిమితి రెండూ 40 కిలోలే. కాబట్టి ఈ క్లాసుల్లో ప్రయాణించేవారు అదనపు లగేజీని బుక్ చేసుకునే అవకాశం లేదు.

**లగేజీ సైజ్, చార్జీల వివరాలు**

కోచ్‌లలోకి తీసుకెళ్లగల లగేజీ బ్యాగుల గరిష్ఠ పరిమాణాలను కూడా రైల్వే నిర్దేశించింది. ఏసీ 3-టైర్, ఏసీ 3 ఎకానమీ, ఏసీ చైర్ కార్‌లలో 55 సెం.మీ x 45 సెం.మీ x 22.5 సెం.మీ ఉండాలి. అదే ఏసీ ఫస్ట్ క్లాస్, ఏసీ 2-టైర్, స్లీపర్, జనరల్ క్లాసుల్లో 100 సెం.మీ x 60 సెం.మీ x 25 సెం.మీ వరకు అనుమతి ఉంటుంది. అదనపు లగేజీకి సాధారణ లగేజీ రేటు కంటే 1.5 రెట్లు ఎక్కువ చార్జ్ వసూలు చేస్తారు. కనీస చార్జీ రూ. 30గా నిర్ణయించారు.

**ఆన్‌లైన్ బుకింగ్ ప్రక్రియ ఎలా ఉంటుంది?**

ప్రయాణికులు ఇండియన్ రైల్వేస్ పార్శిల్ పోర్టల్‌లోకి లాగిన్ అయి, బయలుదేరే, చేరాల్సిన స్టేషన్లు, రైలు వివరాలు ఎంచుకోవాలి. తర్వాత ఫార్వార్డింగ్ నోట్‌ను పూరించి, అంచనా చార్జీలను చెక్ చేసుకోవాలి. ఆన్‌లైన్ ఫామ్ సమర్పించాక, దాని ప్రింటవుట్‌తో పాటు లగేజీని బయలుదేరే స్టేషన్‌లోని పార్శిల్ కార్యాలయంలో అప్పగించాలి. అక్కడ లగేజీని తూకం వేసి తుది చార్జీలను లెక్కిస్తారు. చెల్లింపు పూర్తయ్యాక రైల్వే రసీదు (ఆర్ఆర్) ఇస్తారు. అనంతరం, ట్రాక్ ద ట్రేస్ సదుపాయం ద్వారా లగేజీని ట్రాక్ చేయవచ్చు. లగేజీ గమ్యస్థానానికి చేరినప్పుడు ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం అందుతుంది. అసలు రైల్వే రసీదును చూపించి లగేజీని డెలివరీ తీసుకోవచ్చు. ఈ మార్పుతో బుకింగ్ ప్రక్రియ సులభతరం అవుతుందని అధికారులు భావిస్తున్నారు.

# పేరు 'బొద్దింక'.. లోపల మాత్రం ఇంద్రభవనం.. బీహార్ కేఫ్ స్టోరీ ఇది!

**బీహార్‌లో కొత్తగా ప్రారంభమైన 'కాక్‌రోచ్ కేఫ్' - విచిత్రమైన పేరుతో సోషల్ మీడియాలో వైరల్**

**వైరల్ అవ్వాలనే ఆ పేరు పెట్టామన్న యజమాని - పేరుకు భిన్నంగా శుభ్రంగా, ఆకర్షణీయంగా ఉన్న కేఫ్**

**ఫుడ్‌లో పురుగులొస్తే ఫిర్యాదు చేసే ఛాన్స్ లేదంటూ నెటిజన్ల కామెంట్స్**




ఒక వ్యాపారం విజయవంతం కావాలంటే నాణ్యతతో పాటు కాస్తంత ప్రచారం కూడా అవసరం. కానీ, ఆ ప్రచారం కోసం ఏకంగా తమ కేఫ్‌కే 'బొద్దింక కేఫ్' (జతీ2ుతీంశీబ్జ జుబవ) అని పేరు పెట్టి అందరినీ ఆశ్చర్యపరిచారు బీహార్‌లోని ఓ వ్యాపారి. నలంద జిల్లాలోని హిల్సా బైపాస్ రోడ్డులో కొత్తగా ప్రారంభమైన ఈ కేఫ్ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. దాని విచిత్రమైన పేరు కారణంగా నెటిజన్లు ఫన్నీ కామెంట్స్‌తో హోరెత్తిస్తున్నారు. "ఇకపై మీ ఫుడ్‌లో బొద్దింక వస్తే ఫిర్యాదు చేసే అవకాశం కూడా లేదు" అంటూ సరదాగా పోస్టులు పెడుతున్నారు.

**పేరు వెనుక అసలు కారణం ఇదే**

కేవలం అందరి దృష్టిని ఆకర్షించేందుకే ఈ పేరు పెట్టామని కేఫ్ యజమాని తెలిపారు. 'ఎన్డీటీవీ'తో మాట్లాడుతూ.. "ఈ రోజుల్లో యువత కొత్తదనాన్ని, విభిన్నంగా ఉండే విషయాలను ఇష్టపడుతున్నారు. ఎక్కడ చూసినా 'రాయల్ కేఫ్' లాంటి పేర్లు వందల సంఖ్యలో ఉంటాయి.

కానీ 'కాక్‌రోచ్ కేఫ్' మాత్రం ఒక్కటే ఉంటుంది. మా కేఫ్ పేరు విని జనం నవ్వుకోవాలి, దాని గురించి చర్చించుకోవాలి. ఆ పేరు చూసి లోపలికి వచ్చిన వారు, ఇక్కడి నాణ్యత చూసి మళ్లీ మళ్లీ రావాలి. పేరు ఎలా ఉన్నా శుభ్రత విషయంలో మేం అత్యంత ప్రాధాన్యత ఇస్తాం. దీన్ని కేవలం బ్రాండింగ్ వ్యూహంగానే చూడాలి" అని వివరించారు. సోషల్ మీడియా యుగంలో ప్రకటనలకు పెద్దగా ఖర్చు చేయకుండానే ఇలాంటి వినూత్నమైన పేరుతో సులభంగా ప్రచారం పొందవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.

**లోపల ఎలా ఉందంటే?**

'బొద్దింక కేఫ్' అనే పేరు వినగానే చాలామంది అపరిశుభ్రంగా ఉంటుందని అనుకోవచ్చు. కానీ, వాస్తవానికి ఈ కేఫ్ లోపల ఆధునిక హంగులతో చాలా ఆకర్షణీయంగా ఉంది. నలుపు రంగు థీమ్‌తో, తెరపు పైకప్పుకు వేలాడుతున్న పసుపు రంగు లైట్లతో ఇంటీరియర్ ఆకట్టుకుంటోంది. గోడలకు కృత్రిమ పూల తీగలు, నలుపు రంగు సోఫాలు, ఎరుపు కుషన్లు, గ్లాస్ టేబుళ్లతో కస్టమర్లకు సౌకర్యవంతమైన వాతావరణాన్ని కల్పించారు. సాయంత్రం వేళల్లో యువత ఇక్కడకు వచ్చి టీ, స్నాక్స్ తింటూ, సోషల్ మీడియా రీల్స్ చేసుకుంటూ సందడి చేస్తున్నారు.

**ప్రజల స్పందన**

ఈ కేఫ్ పేరుపై సోషల్ మీడియాలో మిశ్రమ స్పందన వ్యక్తమవుతోంది. కొందరు దీనిని ఒక సాహసోపేతమైన మార్కెటింగ్ ఆలోచనగా అభివర్ణిస్తుంటే, మరికొందరు మాత్రం సరదాగా సెటైర్లు వేస్తున్నారు. స్థానికుడైన రాకేష్ అనే యువకుడు మాట్లాడుతూ.. "మొదట ఈ పేరు చూసి ఎవరో కావాలనే ప్రాంక్ చేస్తున్నారనుకున్నాను. కానీ లోపలికి వెళ్లి చూశాక ఆశ్చర్యపోయాను. ఈ ప్రదేశం చాలా శుభ్రంగా, సెల్ఫీలు దిగడానికి అనువుగా ఉంది" అని చెప్పాడు. అయితే, కొంతమంది పెద్ద వయసు వారు ఈ పేరును విమర్శిస్తుండగా, యువత మాత్రం ఈ క్రియేటివ్ బ్రాండింగ్‌ను మెచ్చుకుంటున్నారు. ప్రస్తుతం ఈ కేఫ్‌లో టీ, కాఫీ, మ్యాగీ, శాండ్‌విచ్‌లు, శీతల పానీయాలు అందుబాటులో ఉన్నాయి. కేవలం మూడు రోజుల క్రితమే ప్రారంభమైనప్పటికీ, తన వినూత్నమైన పేరుతో ఈ కేఫ్ విపరీతమైన ప్రచారం పొందింది. వ్యాపారంలో ఒక ప్రత్యేకమైన గుర్తింపు సగం విజయాన్ని అందిస్తుందని ఈ 'బొద్దింక కేఫ్' నిరూపిస్తోంది.

## దాతల సహకారం అభినందనీయం

**ఎస్టీయు ఆధ్వర్యంలో ఫ్యాన్‌లు వితరణ**




పెనగలూరు(ఆగస్టు12),మనంన్యూస్:దాతల సహకారం అభినందనీయమని మండల విద్యాశాఖ అధికారి నాగ సుబ్బరాయుడు తెలిపారు. బుధవారం మండల విద్యా శాఖ కార్యాలయంకు ఎస్టీయు ఉపాధ్యాయ సంఘం వారు ఫ్యాన్‌లు వితరణగా ఇచ్చారు. ఎస్టీయు రాష్ట్ర కార్యదర్శి అల్లం అశోక్ కుమార్, ఎస్టీయు మండల అధ్యక్ష, కార్యదర్శులు మల్లికార్జున, రాము, మాట్లాడుతూ ఉపాధ్యాయుల హక్కులు, సమస్యలపై పోరాటం చేసి పరిష్కారాలు సాధించుటలో ఎస్టీయు ఉత్తమ ఉపాధ్యాయ సంఘముగా పేరుగాంచుటే కాకుండా, సామాజిక సేవలను చేయడంలో కూడా ఎస్టీయు ఏపీ ఎల్లప్పుడూ ముందంజలోనే వుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు రాష్ట్ర కౌన్సిలర్లు జీ. శ్రీనివాసులు, కోటపాటి యానాదయ్య, జిల్లా కార్యదర్శి సీ.జయరామయ్య, జిల్లా కన్వీనర్ వీరాపల్లి శివారెడ్డి, జిల్లా కౌన్సిలర్లు బి.వి రాఘవ రెడ్డి, బి.ప్రభాకర రెడ్డి, .సురేంద్ర, ఆర్థిక కార్యదర్శి బి. శివప్రసాద్, నాయకులు జీ.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్రస్వామి ఆలయంలో వైభవంగా 12వ అమావాస్య పూజలు, అభిషేకాలు



చిట్వేలి ఆగస్టు 12 మనం న్యూస్ ప్రతినిధి: మండల పరిధిలోని స్థానిక పాత చిట్వేలి నందు వెలసియున్న శ్రీ భద్రకాలి సమేత వీరభద్ర స్వామీ ఆలయంలో బుధవారం 12వ అమావాస్య పూజలు, హోమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయంత్రం 5నుంచి 6గంటల వరకు నూతనంగా నిర్మించనున్న రాజగోపురం నిర్మాణానికి భూమిపుజ, 6.నుంచి 7.30గంటలవరకు గణపతిహోమం, నవగ్రహ హోమం, వీరభద్రస్వామి హోమం, మహా రుద్ర హోమం నిర్వహించారు. 7.30 నుంచి రాత్రి 9.00 గంటల వరకు కళశఅభిషేకం, అలంకారం, తీర్థ ప్రసాధ వినియోగం చేస్తారని ధర్మకర్తలు రామచంద్ర రాజు, సుబ్బారాయుడు రాజు పేర్కొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు మృత్యుంజయ స్వామీ ఆధ్వర్యంలో కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి స్వామి అమ్మ వార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ సభ్యులు, స్థానిక గ్రామస్థులు, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## జూనియర్ ఎన్టీఆర్ త్వరగా కోలుకోవాలని శివాలయంలో సంటి ఈశ్వర్ ప్రత్యేక పూజలు



రైల్వేకోడూరు ,ఆగస్టు 12, మనం న్యూస్ : మ్యాన్ ఆఫ్ మాసెస్, యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ త్వరగా కోలుకోవాలని కోరుకుంటూ ఆయన అభిమాని సంటి ఈశ్వర్ స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజలు మరియు అభిషేకాలు నిర్వహించారు. ఎన్టీఆర్ ఆరోగ్యంగా, క్షేమంగా తిరిగిరావాలని ఆకాంక్షిస్తూ శివునికి ప్రత్యేక అర్చనలు చేశారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ తన అభిమాన కథానాయకుడు ఎల్లప్పుడూ ఆయురారోగ్యాల తో ఉండాలని, ఈ పూజా కార్యక్రమాలు ఆయన పై ఉన్న ప్రేమాభిమానా లకు ప్రతీక అని తెలిపారు.నా నాయకుడు, నా కథానాయకుడు ఎన్టీఆర్ అన్న త్వరగా కోలుకోవడమే నాకు ముఖ్యం. ఆయన ఆరోగ్యంగా ఉండాలని శివుడిని ప్రార్థించడానికే ఇక్కడికి వచ్చాను అని సంటి ఈశ్వర్ పేర్కొన్నారు.

## మెడియేషన్ డే పై ప్రజలకు అవగాహన ర్యాలీ

**సీనియర్ సివిల్ జడ్జి రాజేష్**

గూడూరు మనంన్యూస్: మధ్యవర్తిత్వంతో కోర్టుల్లో కేసులు రాజీ చేసుకోవడం వల్ల కక్షిదారుల ఇద్దరు విజయం సాధించినట్లేనని సమయం డబ్బు ఆదా చేసుకోవచ్చని గూడూరు సీనియర్ సివిల్ జడ్జ్ రాజేష్ వెల్లడించారు.గూడూరు పట్టణంలోని కోర్టు హాల్ నుండి మెడియేషన్ డే సందర్భంగా జడ్జిలు అవగాహన ర్యాలీ నిర్వహించారు. సీనియర్ సివిల్ జడ్జి రాజేష్ మాట్లాడుతూ మెడియేషన్ డే గురించి ప్రజలకు తెలియజేసేందుకు ర్యాలీ నిర్వహించామని మధ్యవర్తిత్వం వల్ల ఎక్కువ రోజులు కోట్లు చుట్టూ కేసుల కొరకు తిరగకుండా తొందరగా రాజీ చేసుకోవడం వల్ల ఇద్దరు విజయం సాధించినట్లని అన్నారు భవిష్యత్తులో ఇద్దరు ఒకరికొకరు స్నేహపూర్వకంగా ఉంటూ ఏటువంటి తగాదాలు లేకుండా ఆనందంగా ఉంటారని వెల్లడించారు. ఈ ర్యాలీలో ఏడవ అదనపు జిల్లా జడ్జి వెంకట నాగ పవన్ ,ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ మధుబాబు ,లాయర్లు కోటేశ్వరరావు, మహబూబ్ బాషా, పార్వతయ్య ,కృష్ణయ్య ,కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.